క్లుప్తంగా

రొడ్డ రాజన్న ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి



మాట్లాడుతున్న డాక్టర్ లచ్చయ్య

ఆర్మూర్‌టౌన్ : రొడ్డ రాజన్న ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని డీటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు డాక్టర్ లచ్చయ్య అన్నారు. పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజీలో మాజీ డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొడ్డ రాజన్న సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న ఆకస్మిక మరణం సామాజిక ఉద్యమానికి తీరని లోటన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎల్. శ్రీధర్, శంతన్, జిల్లా అధ్యక్షుడు బాలయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యనంద్, డీటీఎఫ్ నాయకులు పెంటన్న, విజయ్ కుమార్, రాజేశ్వర్, కుటుంబ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రుద్రూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

రుద్రూర్ : బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని రుద్రూర్ మండలంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు హరికృష్ణ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తోట శంకర్, ప్రశాంత్ గౌడ్, నాయకులు వి.రామరాజు, పార్వతి మురళి తదితరులున్నారు.

నలందలో 'కే సాట్' పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పెర్కిట్(ఆర్మూర్): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో ఆదివారం ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు నిర్వహించారు. నాలుగు జిల్లాలలోని 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్కారం ప్రసాద్, ప్రిన్సిపల్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ అభ్యాస్ జోనల్ మేనేజర్ మణికంఠ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులకు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని నిరుద్యోగ హక్కుల నేత, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ బలపర్చిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర్, ప్రవీణ్ రాజ్, నాగరాజు ప్రణీత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు

నిజామాబాద్ సిటీ: మహిళలకు రక్షణ లేకుండా పోతోందని, మహిళలను వేధించేవారిని పోలీసులే కాపాడడం దురదృష్టకరమని ఐద్వా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ధర్పల్లి మండలంలో ఆత్మహత్యకు గురైన వివాహిత అనూష కుటుంబాన్ని ఐద్వా జిల్లా నేతలు సుజాత, వనజ పరామర్శించారు. అనూష పిల్లలకు తగిన న్యాయం చేయాలన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడేవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నిజామాబాద్ నాగారం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే తప్పకుండా సీపీఎస్ పాత పెన్షన్ విధాన పునరుద్ధరణకు పాటుపడతానని అన్నారు. తప్పకుండా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

కంపు కొడుతున్న వరద కాలువ

- పాలెం వైపు వెళ్లే మార్గంలో వ్యర్థాల పారబోత
- సూచిక ఫ్లెక్సీని ఏర్పాటు చేసినా పట్టించుకోని పరిస్థితి
- దుర్గంధం వ్యాపిస్తుండటంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



వరద కాలువ పరిసరాల్లో పారబోసిన వ్యర్థాలు, చెత్త పడవేయద్దంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

మోర్తాడ్: వ్యర్థాలను, చెత్త చెదారం పారవేయడానికి డంపింగ్ యార్డులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా కొందరు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చెత్త చెదారం, కోళ్ల వ్యర్థాలు, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను వరద కాలువ పరిసరాల్లోనే పారబోస్తుండటంతో ఈ ప్రాంతంలో దుర్గంధం వ్యాపిస్తోంది. మోర్తాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరామ సంఘం(యానం) సభ్యులు చెత్తా చెదారం పడవేయరాదని సూచిస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. పాలెం వెళ్లే మార్గంలో వరద కాలువ వద్ద చికెన్ సెంటర్, హోటల్ నిర్వాహకులు వ్యర్థాలను చెత్త పారబోస్తున్నారు. దీంతో ప్రాంతమంతా కంపు కొడుతుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి వరద కాలువ వద్ద చెత్తను వేయకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

వరద కాలువ పరిసరాల్లో చెత్త చెదారం ఎవరు పడవేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతంలోనే వ్యర్థాలను పారవేయాలి. నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే భారీ జరిమానా వసూలు చేస్తాం. పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలి.

– సైఫోద్దీన్, మోర్తాడ్ పంచాయతీ కార్యదర్శి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



మచ్చర్లలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన బాధితుడికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. గ్రామానికి చెందిన కడం విక్రం రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి రూ.50వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు చేయించారు. నాయకులు బాధితునికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జితేందర్ రెడ్డి, నరేష్ గౌడ్, సంజీవ్, షేక్ సమీర్, కే మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ..

ఆలూర్ మండల కేంద్రానికి చెందిన నిమ్మల వీరేంద్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స చేయించుకోవడానికి రూ.5లక్షలు వ్యయమవుతున్నాయి. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఈవ్యయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయించారు. ఈమేరకు రూ.5లక్షల ఎల్‌వోసీని బీజేపీ నాయకులు బాధితుడు వీరేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్తూరు గిరీష్, అరుణ్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండ



స్నేహితుని భార్యకు నగదు అందిస్తున్న రవీందర్

రెంజల్(బోధన్): తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతిచెందడంతో మిత్రుని కుటుంబానికి అండగా నిలిచాడు. ఆదివారం రెంజల్ హైస్కూల్‌లో 2001–02 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన గాండ్ల బాలకృష్ణ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వ్యాపారి రవీందర్ స్నేహితుడి భార్యకు రూ.30 వేల నగదును అందించారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న రమేష్ బాబు



కోటగిరిలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి పేదవర్గాలకు మేలు కలిగేలా అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం కోటగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు, మండల కార్యదర్శి విఠల్ గౌడ్, పార్టీ మండల నాయకులు నల్ల గంగాధర్, శంకర్, నాగరాజు, బాలరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించి శ్రామిక వర్గాలకు నిధులు కేటాయించాలి

వర్ని : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి, మార్పులు చేసి, శ్రామిక వర్గానికి నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ని మండల కేంద్రంలో 'తెలంగాణకు ద్రోహం – బడా బాబులకు భోజ్యం' అనే అంశంపై కేంద్ర బడ్జెట్ మీద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చర్చాగోష్టి నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డుకు నిధులు కేటాయించలేదన్నారు. బోధన్ నుంచి బీదర్ వరకు రైల్వే లైన్ చర్చ లేదన్నారు. జక్రాన్‌పల్లిలో విమానాశ్రయానికి నిధులు ఇవ్వలేదన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఊసెత్తాలేదన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ, గ్రామపంచాయతీ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ, కేవీపీఎస్, అంగన్ వాడీ యూనియన్ల నాయకులు, నన్నేసాబ్, సాయిలు, లింగం, మల్లేష్, జీశాన్, అలీ పాషా, సురేష్, సాయిలు, మంగాదేవి పాల్గొన్నారు.

సంతాప సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్



కిసాన్‌నగర్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎడపల్లి(బోధన్): కర్నాటి యాదగిరి సంతాప సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు కే. గంగాధర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం జరిగే ఈసంతాప సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి యువతకు యాదగిరి ఆదర్శప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, ఎడపల్లి, నవీపేట్ ఉమ్మడి మండలాల ప్రధాన కార్యదర్శి (అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి) గుమ్మల గంగాధర్, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రెంజల్ మండల కార్యదర్శి పుట్టి నాగన్న, ఎస్ కె. నసీర్, ఒడ్డన్న , సాయిలు, గంగాధర్, మధు, మారుతి, పండరి, శంకర్, భూమయ్య, రాములు, బాలయ్య, చిన్నయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్‌లో సీజే బీడీ కంపెనీ ఆవరణలో టీయూసీఐ ఆధ్వర్యంలో కర్నాటి యాదగిరి సంతాప సభ వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై యాదగిరి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈసంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

■ వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లి శివారులో అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపారు. ఆనవాయితీ మేరకు గ్రామస్తులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు భారీగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రస్ట్ చైర్ పర్సన్ అమృతలత, ఆలయ కమిటీ సభ్యులు నరేందర్‌రెడ్డి, రమా, ప్రభదేవి, ప్రభావతి, సురేందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు డీసీ గంగారాం, కె ప్రదీప్, గంగోనే సంతోష్, చింత మల్లారెడ్డి, రాజు, బండారి రాములు పాల్గొన్నారు.

■ నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

■ 18న జంబి హనుమాన్ ఆలయ మడిగెల కిరాయికి వేలం

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయానికి సంబంధించిన కాంప్లెక్స్–2, 4లో గల 9 మడిగెలను లీజుకు ఇవ్వడానికి ఈ నెల 18న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రవీందర్ ఆదివారం తెలిపారు. మార్చి ఒకటో తేదీ నుంచి 2027 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీ వరకు రెండు సంవత్సరాల కాలపరిమితితో లీజుకు ఇవ్వనున్నట్లు ఈవో తెలిపారు. ఆసక్తి గలవారు రూ.10 వేలు ధరావతు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు. జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మంగళవారం బహిరంగ వేలం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే వేలం సమయంలో లీజు ఒప్పందానికి సంబంధించిన షరతులను తెలియజేయనున్నట్లు వెల్లడించారు.

■ ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని జెమ్మన్‌జెట్టి గల్లీ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు జంబిహనుమాన్ ఆలయ నుంచి గోల్‌బంగ్లామీదుగా సిద్దుల గుట్ట వెనుక గల చాకలి ఐలమ్మ విగ్రహం సమీపం వరకు బోనాలను గంగమ్మతల్లి దేవాలయంలో సమర్పించారు. అందరు బాగుండాలని గంగమ్మ తల్లిని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యాక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమగ్ర భూ పంపిణీతోనే పేదరిక నిర్మూలన



సమావేశంలో మాట్లాడుతున్న శోభన్

నిజామాబాద్ సిటీ: భూసంస్కరణలు అమలుచేసి పేదలచేతికి భూమి, నీటివసతి కల్పించినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంఘం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ.. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేసి భూమిలేని ప్రతి కుటుంబానికి భూమి ఇవ్వాలన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బొర్ర సత్యనారాయణ, పెద్ది వెంకట్రములు, నాగేశ్వర్ రావు, పల్లపు వెంకటేశ్, సిర్పలింగం, నాగుల గోవర్ధన్, నర్రా శంకర్, ఎస్ సాయిలు, చంద్రకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన గ్రామ కమిటీ సభ్యులు



ఎంపీకి సమస్యలు విన్నవిస్తున్న వీడీసీ సభ్యులు

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను జిల్లా కేంద్రంలో ఆదివారం కలిశారు. గ్రామాభివృద్ధి కమిటీకి రెండు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయించాలని, గడ్కోల్ కప్పలవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, కామారెడ్డి వెళ్లే మార్గంలో కొండాపూర్ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయించాలని కోరారు. సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి, వీడీసీ చైర్మన్ రవీందర్‌గౌడ్, గొల్ల శ్రీనివాస్, దడిగె బాలకిషన్, గాండ్ల నరేందర్ ఉన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రెంజల్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాఠశాలలో చదువుకున్న 2001–02 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను, గురువులను వేదికపై స్మరించుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. – రెంజల్(బోధన్)

యువతలో పెరుగుతున్న భక్తి భావం

- ఉత్సాహం చూపుతున్న యువకులు
- మాలధారణతో ప్రశాంత జీవనం



కొత్తపల్లిలో పూజలు చేస్తున్న శివ స్వాములు

బాల్కొండ: యువతలో ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతోంది. శివరాత్రి పర్వదినానికి ముందు 41 రోజులపాటు శివమాల ధరించి దీక్షతో పూజలు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శివ భక్తులు మాలధారణ ధరిస్తున్నారు. నిత్యం శివ నామ స్మరణలో తరిస్తున్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో పడి లేచిన మాయల మర్రిచెట్టు వద్ద, వేంపల్లి శివాలయం వద్ద, కొత్తపల్లిలో రాజరాజేశ్వర ఆలయం వద్ద, వెల్కటూర్‌లో పార్వతి రాజరాజేశ్వర ఆలయం వద్ద భక్తులు శివ మాల ధరించారు.

18 సార్లు మాల వేసుకున్నా



నేను ఇప్పటికీ వరకు 18 సార్లు శివ మాలధారణ చేపట్టాను. మాలధారణ చేపట్టినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మాల ధరించడం అదృష్టంగా భావిస్తున్నా.

–జైడి వెంకట్‌రెడ్డి, భక్తుడు

ఆధ్యాత్మికంగా గడపడం అలవాటు చేసుకున్నా



శివ మాల ధరించడంతో మంచి అలవాట్లు నేర్చుకుంటున్నా. ఉదయం లేవగానే తల స్నానం చేసి నిత్యం పూజ నిర్వహించే అలవాటు వచ్చింది. ఆధ్యాత్మికంగా రోజూ గడపడం అలవాటు చేసుకున్నా.

–సుందర్, భక్తుడు

సిబ్బంది లేక ఇబ్బందులు

- మెండోరా తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత
- ఖాళీగా డిప్యూటీ తహసీల్దార్ స్థానం
- రెండు ఆర్‌ఐ పోస్టులకి ఉన్నది ఒక్కరే
- డిప్యుటేషన్‌పై సీనియర్ అసిస్టెంట్



మెండోరా తహసీల్దార్ కార్యాలయం

బాల్కొండ : మెండోరా తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో సకాలంలో సేవలు అందడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటులో భాగంగా మెండోరా మండల కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయిలో సిబ్బంది ఎప్పుడూ లేరు. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉంది. ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు ఉండాల్సిన చోట ఒకరే ఉన్నారు. సీనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. ముఖ్యమైన పోస్టులే ఖాళీగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతోన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా ఆరు పథకాల అమలు కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వీటిని పరిశీలించుటకు కావాల్సిన సిబ్బంది లేరు. ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా సరిహద్దు కావడంతో..

మెండోరా మండలం నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు సరిహద్దు ప్రాంతం కావడంతో అధికారులు ఇక్కడ విధులు నిర్వర్తించాడానికి ముందుకు రావడం లేదు. దీంతో పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. జాతీయ రహదారి 44 నుంచి లోపలికి 3కిలోమీటర్ల దూరంలో ఉంది. రవాణ సౌకర్యం అంతంత మాత్రంగా ఉండటం ఒక కారణం. దూర భారం గురించి ఆలోచించి అధికారులు ముందుకు రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

ఉన్నతాధికారులకు విన్నవించాం

తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు విన్నవించాం. పూర్తి స్థాయిలో సిబ్బంది ఉంటే పనులు సులభంగా చేపట్టవచ్చు. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలను అందిస్తున్నాం.

– సంతోష్‌రెడ్డి, తహసీల్దార్, మెండోరా

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – నిదురించు జహాపనా(తెలుగు)-12.55; లైలా (తెలుగు)- 3.30 9.00; బ్రహ్మానందం(తెలుగు)-6.10; ఛావా(హిందీ)-9.15
- స్క్రీన్-2 – కెప్టెన్ అమెరికా - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-3– లైలా (తెలుగు) -10.00, 1.10, 4.20, 7.30, 10.40
- స్క్రీన్-4 తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఛావా (హిందీ)-11.00 1.45 4.40 7.35 10.30
- స్క్రీన్-2 లైలా - 1.30, 7.30
- స్క్రీన్-3 బ్రహ్మానందం (తెలుగు)-11.00, 1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కెప్టెన్ అమెరికా - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 ఛావా (హిందీ) - 10.05 1.15 4.25 7.35 10.45
- స్క్రీన్-3 తండేల్ (హిందీ) - 10.15; నిదురించు జహాపన - 1.00, 7.20; ఛావా (హిందీ) - 4.05, 10.25
- స్క్రీన్ -4 తల (తెలుగు) - 10.00, 7.10; సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 1.15, 10.25; బ్రహ్మానందం (తెలుగు) - 4.00

- లలితామహల్ తండేల్(తెలుగు)-11.00, 2.00, 6.00, 10.00
- దేవి లైలా (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
- నటరాజ్ ఛావా (హిందీ)-11.00, 2.00, 6.00, 10.00
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	82,230	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	120
స్కిన్‌లెస్	220	మటన్	800